సీనియర్ సిటిజన్స్‌కి అండగా ఉంటా..

ఎమ్మెల్యే బండారి



సీనియర్ సిటిజన్స్ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ సీనియర్ సిటిజన్స్‌కి అన్నివిధాలుగా అండగా ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కృష్ణానగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నూతన సంవత్సర కేలండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు రామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి దేవ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నాచారం రాజీవ్‌కాలనీ పార్క్‌లో శ్రమదానం



శ్రమదానంలో కృష్ణారెడ్డి తదితరులు

మల్లాపూర్: నాచారం కాంగ్రెస్ నేత జి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు శనివారం నాచారం రాజీవ్‌నగర్ కాలనీ పార్క్‌లో శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలు, రాళ్లను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెత్తా చెదారం పేరుకుపోయి ఉండటంతో పార్కు నిరుపయోగంగా మారిందన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా జీహెచ్ఎంసీ అధికారులు సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. మామిడాల రాజిరెడ్డి, వెంకట్, సంపత్, శేఖర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

మల్లాపూర్: సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం కేలండర్‌ను శనివారం మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సోమవంశ సహస్ర అర్జున క్షత్రియ సమాజ అధ్యక్షులు సూర్యప్రకాష్ రతన్, ప్రధాన కార్యదర్శి సర్వేశ్, మన్మోహన్, రాంచందర్, విశాల్, రాజ్‌కుమార్, శంకర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పాశం మల్లేష్‌కు రిమాండ్

మేడిపల్లి: ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఓ వ్యక్తిపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడిపల్లి పోలీసుల వివరాల ప్రకారం బోడుప్పల్‌లో నివాసం ఉండే పాశం మల్లేష్ సర్వే నంబర్-63లో కరెంట్ ఆఫీసుకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలంలో రేకుల షెడ్ నిర్మాణం చేపట్టారు. ఇది గమనించిన స్థానిక ప్రజలు మేడిపల్లి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. గతంలో ఇదే స్థలంలో నిర్మాణం చేపడుతుండగా అధికారులు కూల్చివేశారు. మళ్లీ చేపడుతుండటంతో మేడిపల్లి తహసీల్దార్ హసీనా మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పాశం మల్లేష్‌ను రిమాండ్‌కు తరలించారు.

ఆర్థిక సాయం



కుషాయిగూడ: చర్లపల్లి ఆదర్శనగర్ జమ్మిగడ్డ ప్రాంతానికి చెందిన పాస్టర్ అబ్రహం కుటుంబానికి మల్లాపూర్‌కు చెందిన పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. పాస్టర్లు తిమోతి, శ్యాముల్, రంగరావు, రాజు, రుబిన్‌రాజు, శ్రీనివాస్ జాన్ కెనడి తదితరులు పాల్గొన్నారు.

మంచి ప్రణాళిక విజయానికి సూచిక



రామంతాపూర్: మెగా మహిళా జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను ఉప్పల్ శిల్పారామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా ఒమేగా కళాశాలల చైర్మన్ నాగమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ కసిరెడ్డి మాలతిరెడ్డి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. ప్రణాళికల్లో లేని పయత్నాలు వృథా అవుతాయని, మంచి ప్రణాళిక క్రమశిక్షణతో విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. విద్యార్థుల ఫ్యాషన్ షో పలువురిని ఆకట్టుకుంది. కళాశాల డైరెక్టర్ సీతారాం రెడ్డి, సెక్రటరీ మంజురెడ్డి, ప్రిన్సిపాల్ రాధా పాల్గొన్నారు.

కార్పొరేటర్ విస్తృత పర్యటన



ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌లో నెలకొన్న స్థానిక సమస్యలపై శనివారం కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. తాగునీటి పైపులైన్ కోసం తవ్విన రోడ్లు, చౌరస్తాలో జంక్షన్ల నిర్మాణం తదితర అంశాలను స్థానికులు, కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో రోడ్లు వేయిస్తామని, నీటిని అందిస్తామని కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, జలమండలి ఏఈ ఆసీఫ్ అలీ, బీఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

అల్వాల్: తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం(టీఆర్ఈఏ) నాయకులు శనివారం తెలంగాణ 2వ పే రివిజన్ కమిషన్ చైర్మన్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెన్షనర్ల సమస్యలు పెరిగిపోతున్నాయని, కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పెన్షనర్లకు ప్రస్తుతం వస్తున్న డాక్టర్ విజిటింగ్ ఫీజు సరిపోవడం లేదని, అలవెన్సు పెంచాలని, వైద్యం కోసం ఈహెచ్ఎస్ సరిగ్గా అమలయ్యేలా సరైన సూచనలు చేయాలని, పెన్షనర్లకు సంవత్సరంలో ఒకసారి పూర్తి ఆరోగ్య పరీక్షలకు అనుమతించాలన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫ్యామిలీ పెన్షన్ 30 శాతం నుంచి 40 శాతం పెంచాలని తమ సమస్యలు పరిష్కరించాలని వారు వినతిపత్రంలో కోరారు.

ఆక్యుపంక్చర్ వైద్య శిబిరానికి స్పందన

అల్వాల్: కాస్మిక్ ఆక్యుపంక్చర్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అల్వాల్ శ్రీవెంకటేశ్వర మహిళా మండలి ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరానికి స్పందన లభించింది. సుమారు 150 మందికి పైగా అక్యుపంక్చర్ విధానంలో చికిత్స పొందారు. మహిళా మండలి అధ్యక్షురాలు మొగలి విజయలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి చెంగల్వల కామేశ్వరి, శకుంతల, కుసుమ, పద్మావతి, సరోజ, నందిని, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సక్సెస్..

- ఆరు గ్యారంటీలకు 7.09 లక్షల దరఖాస్తులు
- అందులో కొత్త రేషన్‌కార్డుల కోసం 2.03 లక్షలు
- కలెక్టర్ గౌతమ్ పర్యవేక్షణతో ప్రజాపాలన సభలు సక్సెస్
- ఈ నెల 17 వరకు దరఖాస్తుల ఆన్‌లైన్‌లో నమోదు





సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన సభలకు ప్రజల నుంచి భారీగా స్పందన లభించింది. ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత నెల 28 నుంచి శనివారం వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర శివారు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని జీహెచ్ఎంసీ మున్సిపల్ సర్కిళ్లు, 13 పురపాలక సంఘాలు, 61గ్రామ పంచాయతీల్లో 8 రోజుల పాటు నిర్వహించిన ప్రజాపాలన సభలో మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలపై అర్హులైన ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున 7.09 లక్షల దరఖాస్తులు పెట్టుకున్నారు. అందులో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి 2.03 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు పెట్టుకోవడానికి అవసరమైన పత్రాలను జతపర్చడానికి దరఖాస్తుదారులు పలుచోట్ల జిరాక్సు కేంద్రాలకు పరుగులు పెట్టాల్సి వచ్చింది. దరఖాస్తు విధానంపై అవగాహన లేనివారు పలువురికి సభల్లో సిబ్బంది సహకారం అందించారు.

సభల సక్సెస్‌కు ప్రత్యేకాధికారులే..

గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల్లో ప్రజాపాలన కార్యక్రమం, సభలు విజయవంతానికి కలెక్టర్ గౌతమ్ ఆదేశాలతో ప్రత్యేక అధికారులు కీలక పాత్ర నిర్వహించారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్పెషల్ ఆఫీసర్ జెడ్పీ సీఈఓ దేవసహాయం, ఉప్పల్‌లో యువజన, క్రీడా విభాగం అధికారి బలరామారావు, కుత్బుల్లాపూర్‌లో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కేశురామ్, కూకట్‌పల్లిలో ఎస్సీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి వినోద్‌కుమార్, మల్కాజిగిరిలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలాజీ ప్రజాపాలన సభల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. సభల సక్సెస్‌లో 306 టీమ్‌లు పూర్తి భాగస్వామ్యాన్ని పంచుకున్నాయి. జిల్లాలోని 61 గ్రామ పంచాయతీలకు 10 టీమ్‌లు, 13 పురపాలక సంఘాల పరిధిలోని 289 వార్డులు/డివిజన్లకు 296 టీమ్‌లు దరఖాస్తు దారులకు అన్ని విధాలుగా సహకరించారు. తహసీల్‌దార్లు, ఎంపీడీఓలు కూడా ప్రజాపాలన విజయవంతంలో కీలక భూమిక పోషించారు.

అభయ హస్తం దరఖాస్తులు ఇలా..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 15 మండలాల పరిధిలో 13 పురపాలక సంఘాలు, 61 గ్రామ పంచాయతీలు, 12 మున్సిపల్ సర్కిళ్లలో 8 రోజుల వ్యవధిలో 7.09 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అందులో అభయహస్తంలో అవకాశం లేకున్నా.. ప్రజాపాలన సభల్లో రేషన్ కార్డులు, ధరణి రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులను ప్రజలు చేసుకున్నారు. అధికంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. చాలామంది రేషన్‌కార్డుల కోసం తెల్లకాగితంతోపాటు జిరాక్స్ సెంటర్లలో లభించే దరఖాస్తు పత్రాలతో ఆర్జీలు పెట్టుకున్నారు. నగర శివారు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం 2.03 లక్షల దరఖాస్తులు వచ్చాయి.

17 వరకు ఆన్‌లైన్‌లో నమోదుకు కలెక్టర్ ఆదేశం

ఈ నెల 17 వరకు దరఖాస్తుదారుల పూర్తి వివరాలు(సమాచారం) ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలనలో దరఖాస్తు దారులు అందించిన ఆధార్‌కార్డు, రేషన్ కార్డు నంబర్లు, మొబైల్ నంబర్, గ్యాస్, విద్యుత్తు కనెక్షన్ వివరాలను జాగ్రత్తగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. సమాచారాన్ని ఎంట్రీ చేసే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పులు దొర్లకుండా ఒకటికి, రెండుసార్లు సరి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని నిత్యం పర్యవేక్షించిన కలెక్టర్ గౌతమ్ స్పెషల్ ఆఫీసర్లు, టీమ్‌లు నిర్విరామంగా పనిచేసేలా పటిష్ట చర్యలు చేపట్టారు.

ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



దరఖాస్తు దారుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కమిషనర్

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ పరిధిలో చివరి రోజు శనివారం వరకు ప్రజాపాలన దరఖాస్తులు 43,271 అందినట్లు అధికారులు తెలిపారు. వీటితో పాటు ఇతర దరఖాస్తులు 14,791లను స్వీకరించినట్లు చెప్పారు.

బోడుప్పల్ ప్రజాపాలనలో 26,931 దరఖాస్తులు

బోడుప్పల్: బోడుప్పల్‌లో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 26,931 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి వెల్లడించారు. బోడుప్పల్‌లో 13వ డివిజన్‌లో ఆయన శనివారం పర్యటించి దరఖాస్తుదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతనెల 28వ తేదీన ప్రారంభమైన ఈ కేంద్రాలు శనివారం సాయంత్రం కొనసాగినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ దానగల్ల అనిత యాదగిరి, నేతలు దానగల్ల యాదగిరి, గోపు రాము పాల్గొన్నారు.

పురపాలికల్లో క్యాంపు రాజకీయాలు!

- పలుచోట్ల భగ్గుమంటున్న అవిశ్వాస జ్వాలలు
- విహార యాత్రతో అసమ్మతి వర్గాలకు బుజ్జగింపులు!
- అసమ్మతి చల్లార్చేందుకూ.. రంగంలోకి పార్టీ పెద్దలు



సాక్షి, మేడ్చల్ జిల్లా: పురపాలికల్లో అవిశ్వాస జ్వాలలు భగ్గుమంటున్నాయి. వీటిని ఆదిలోనే చల్లార్చేలా.. రంగ ప్రవేశం చేసిన బీఆర్ఎస్ నేతలు తమదైన శైలిలో ప్రయత్నాలు చేస్తుండగా, మరోపక్క మేయర్లు, చైర్మన్లు కార్పొరేటర్లు, కౌన్సిలర్లను బుజ్జగించేందుకు విహార యాత్ర పేరుతో క్యాంపు రాజకీయాలకు తెర లేపారు. రాష్ట్రంలో 26 పురపాలక సంఘాల చైర్‌పర్సన్లు, తొమ్మిది మంది వైస్ చైర్‌పర్సన్లపై అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇవ్వగా, హైదరాబాద్ నగర శివారు జవహర్‌నగర్, దమ్మాయిగూడ, మేడ్చల్, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం పురపాలక సంఘాలు ఉన్నట్లు పురపాలక శాఖ పేర్కొంటోంది.

అసమ్మతి సభ్యుల వ్యూహారచన

అదే బాటలో పలు పురపాలికల్లో అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టే దిశగా అసమ్మతి సభ్యులు వ్యూహారచన చేస్తున్నారు. దీంతో పాలక వర్గాలు తమ పదవిని కాపాడుకునేందుకు శాయశక్తులు ఒడ్డుతుండగా.. వైరి వర్గం మాత్రం వారి నుంచి కుర్చీ దక్కించుకునేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తోంది. నగర శివారులోని మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఏడు కార్పొరేషన్లు, 22 మున్సిపాలిటీలు ఉండగా, అధిక స్థానాల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లే చైర్మన్లు, మేయర్లు ఎక్కువగా కొనసాగుతున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నాలుగు మున్సిపల్ కార్పొరేషన్లు, తొమ్మిది మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్‌కు చెందిన వారే మేయర్లు, చైర్మన్లుగా ఉండటంతో తమ పదవులను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.

విహార యాత్రకు వెళ్లేలా షెడ్యూల్..

ఈ నేపథ్యంలోనే మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఓ నగరపాలక సంస్థకు చెందిన మేయరు అవిశ్వాస జ్వాల నుంచి బయటపడేలా.. 26 మంది కార్పొరేటర్లతో సహా ఐదుగురు కోఆప్షన్ సభ్యులను బుజ్జగించేందుకు తమ శక్తియుక్తులను వినియోగిస్తున్నారు. వారందరూ వారం రోజుల పాటు విహార యాత్రకు వెళ్లేలా షెడ్యూల్ ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి బయలుదేరనున్న ఈ విహార యాత్రకు ఫ్లైట్ టికెట్లు కూడా బుక్ చేశారు. అలాగే, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పలు పురపాలక సంఘాలకు చెందిన పలువురు మేయర్లు, చైర్మన్లు కూడా విహారయాత్రలను ఫిక్స్ చేసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

నోటీసులు ఇచ్చేందుకు..

జిల్లాలో బోడుప్పల్, నాగారం, గుండ్లపోచంపల్లి, తూముకుంట, పోచారం, కొంపల్లితో సహా పలు పురపాలికల్లో అవిశ్వాస తీర్మానంపై నోటీసు ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ అవిశ్వాస నోటీసులకు తెరవెనుక కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పెద్దలు రాజకీయం నడుపుతున్నట్లు తెలుస్తోంది. అలాగే, అసమ్మతి వర్గంగా ఉన్న బీఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కూడా పరోక్షంగా మద్దతు ఇస్తున్నట్లు ఆయా పురపాలక సంఘాల్లో ప్రచారం సాగుతోంది. అయితే పలువురు మేయర్లు, చైర్మన్ల ఒత్తిడి మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగి అవిశ్వాస తీర్మానానికి సిద్ధమవుతున్న వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలని డీసీకి వినతి

అల్వాల్: వెంకటాపురం డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో శనివారం అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి కోరారు. అనంతరం వెంకటాపురం డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను ఆయన డీసీ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో శేఖరన్, నరేష్, అశోక్, సదానంద, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో పీర్జాదిగూడ నంబర్-1



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడిపల్లి: అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను అందజేయాలని కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను కూడా పేదలకు అందజేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరయ్యారు. అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ ఇస్లావత్ నమ్యా నాయక్, స్థానిక కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు



మేడిపల్లి: అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు. శనివారం ఇంటింటికీ అక్షింతలను అందజేశారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలు

మల్కాజిగిరి: మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 3, 5 తేదీల్లో మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ వాహనదారులను ఐదో మెట్రోపాలిటన్ కోర్టులో హాజరుపర్చారు. ఇన్‌స్పెక్టర్ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం వారిలో ఇద్దరికి నాలుగు రోజుల జైలుశిక్ష, రూ.2వేల జరిమానా, ఇద్దరికి 3 రోజుల జైలు, రూ.3 వేల, రూ.2500, ఒక్కరికి ఒక్కరోజు జైలు, రూ.2 వేల జరిమానాతో పాటు మిగిలిన వారికి జరిమానా విధించారు. మొత్తం 60 ద్విచక్ర వాహనాలు, 2 ద్విచక్ర వాహనాలు, 4 ఇతర వాహనాలు ఉన్నాయని తెలిపారు.

ఆర్‌కేనగర్‌లో శ్రీరామ స్పర్శ అక్షింతల వితరణ



మల్కాజిగిరి: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మల్కాజిగిరి ఆర్‌కేనగర్‌లో భక్తిశ్రద్ధలతో శ్రీరాముడి భజన చేస్తూ భక్తులకు అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ చేశారు. కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ.. అయోధ్యలో శ్రీరామ చంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా 22వ తేదీన ప్రతి ఇంట్లో పండగ వాతావరణం ఉండాలన్నారు. కార్యక్రమంలో శివానంద్, దేవదాస్, ప్రభాకర్ శాస్త్రీ, రామ్, అనన్య, ప్రసాద్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్, బాలానగర్ స్పెషల్ ఆపరేషన్ టీం(ఎస్‌ఓటీ) డీసీపీగా శనివారం బాధ్యతలు చేపట్టిన డి.శ్రీనివాస్

శుభాకాంక్షలు



గౌతంనగర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వైఎస్ఆర్‌సీపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్‌గుప్తా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

రాచకొండ సీపీని కలిసిన పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత మందుముల పరమేశ్వర్‌రెడ్డి శనివారం రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో తనవంతు సహకారం అందజేస్తానని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.

నృత్యోత్సవం



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో భరత నాట్య కళాకారిణి సిమ్రాన్ నిర్వహించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఆస్ట్రేలియాలో భరతనాట్యం నృత్యం శిక్షణ తీసుకుంటున్న సిమ్రాన్ శనివారం ఉప్పల్ శిల్పారామంలో అద్భుతమైన ప్రదర్శనతో మెప్పించింది. పలు అంశాలపై సుష్మ, రష్మిత, లక్షిత, దేదీప్య, సునీక్ష, నిత్య తదితరులు ప్రదర్శన ఇచ్చారు. నాట్య గురువులు పద్మ కళ్యాణ్, ప్రీత్‌కౌర్ విచ్చేసి కళాకారులను సత్కరించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



ఎగ్జిబిట్‌లను తిలకిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: మీర్‌పేట్-హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ ప్రాథమిక పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన, సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ జేరి పోతుల ప్రభుదాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్‌లతో విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాకేష్, అనితరాణి, అరుణాదేవి, గాయత్రి, సరిత తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శ్రీసీతారాముల కల్యాణం



నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చిన్న జీయర్ పర్యవేక్షణలో రామయ్య కల్యాణోత్సవం

మల్లాపూర్: నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శనివారం సాయంత్రం ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి విద్యాసంస్థల అధినేత మల్కా కొమరయ్య, పల్లవి దంపతుల ఆధ్వర్యంలో శ్రీత్రిదండి చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలో శ్రీసీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి మాట్లాడుతూ చదువు వినయం, ధర్మాన్ని నేర్పే విధంగా కొనసాగాలని, అది రాముడిని చూసి నేర్చుకోవాలన్నారు. దేశ ప్రజలంతా శ్రీరామ జన్మభూమిలో ఈనెల 22న జరగనున్న రామమందిర ప్రారంభోత్సవం కోసం శతాబ్దాలుగా ఎదురు చూస్తున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కల ఎట్టకేలకు నిజమైవుతోందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం, ఈ నెల చాలా పవిత్రమైందన్నారు. ఎందుకంటే 500 ఏళ్ల తర్వాత రాముడు తన స్థానానికి చేరుకోబోతున్నాడు. భారత దేశానికే మాత్రమే కాదు ప్రపంచానికి రాజు రాముడు అని తెలిపారు. కల్యాణ మహోత్సవాన్ని కార్యక్రమం చేపట్టిన మల్కా కొమరయ్య, పల్లవిని చినజీయర్ స్వామి అభినందించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, పాఠశాల సీఈఓ యశస్వీ, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చినజీయర్ స్వామి